క్లుప్తంగా

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

ఓడీ చెరువు: మండలంలోని కొండకమర్ల సచివాలయం–2 పరిధిలోని చెరువుమునెప్పగారిపల్లి, కొండతిమ్మయ్యగారిపల్లి, నవాబుకోట, గజ్జిబండతండాలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి హాజరవుతారని పార్టీ మండల కన్వీనర్ రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్లకృష్ణారెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వలంటీర్లు, బూత్ కమిటీ మేనేజర్లు, గృహసారథులు పాల్గొలన్నారు.

ధ్యాన మందిరానికి విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న దాతలు

బత్తలపల్లి: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం, ధ్యాన మందిరం నిర్మాణానికి గుమ్మల్లకుంట గ్రామానికి చెందిన మాదిరెడ్డి సుధా ఉపేంద్రరెడ్డి విరాళం అందజేశారు. సోమవారం గురుపౌర్ణమిని పురస్కరించుకుని సాయిబాబా ఆలయానికి, షిర్డీ సాయిబాబా పిరమిడ్ ధ్యాన మందిరం నిర్మాణానికి సుధా ఉపేంద్రరెడ్డి రూ.25,332 అందజేశారు. సాయిబాబా ఆలయంలో అన్నదానానికి రూ.20,216, ధ్యాన మందిరం నిర్మాణానికి రూ.5,116 ఆలయ కమిటీ సభ్యులు శ్రీమతమ్మ, ద్రాక్షాయణి, చిన్న మురళి, కొండన్న, మండల నాగేంద్రకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ జయరామిరెడ్డి, రాంభూపాల్ రెడ్డి, కుమార్‌రెడ్డి, వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

వ్యాస మహర్షి జయంతి



వ్యాస మహర్షి చిత్రపటానికి పూలమాల వేస్తున్న బెస్త సంఘం నాయకులు

పుట్టపర్తి టౌన్: ఆధ్యాత్మిక వేద విజ్ఞానాన్ని లోకానికి చాటి చెప్పిన వేద వ్యాస మహర్షి జయంతిని పట్టణంలోని బెస్త సంఘం కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు జ్యోతి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వేదవ్యాస్ చిత్రపటానికి పూలమాల వేశారు. వేద వ్యాస మహర్షి జయంతిని ఆషాఢ పౌర్ణమి రోజున నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగార్జున, నాయకులు కృష్ణమూర్తి, బెస్త చలపతి, జ్యోతి ప్రసాద్, వెంకటేష్, పక్కీరప్ప, మునికుమార్, రామాంజనేయులు, జైసాయి, కేశవ, సాయిరాం, గురుశేఖర్, సూర్యవంశం రవి, తదితరులు పాల్గొన్నారు.


అభయహస్తం పింఛన్ల పంపిణీ



పింఛన్ సొమ్ము అందజేస్తున్న దృశ్యం

బత్తలపల్లి: పొదుపు సంఘాల్లో ఉన్న మహిళలకు అభయహస్తం పథకం కింద పింఛన్ సొమ్మును ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ పంపిణీ చేశారు. సోమవారం మండలంలోని అప్పరాచెరువు గ్రామ సచివాలయంలో పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఐదుగురు మహిళలకు అభయహస్తం కింద పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. వాటిని ప్రతి నెలా సామాజిక పింఛన్లుతో కలిసి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పథకాన్ని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ప్రారంభించడం జరిగిందన్నారు. వృద్ధాప్యంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి అలువేలు మంగమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

రేణుకా యల్లమ్మకు పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

తాడిమర్రి: మండల కేంద్రంలోని తూర్పు చెరువుకట్ట వద్ద వెలసిన రేణుకా యల్లమ్మ ఆలయంలో సోమవారం నాయీబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రికి అందంగా అలంకరించిన పల్లకీలో అమ్మవారి విగ్రహాన్ని కొలువుదీర్చారు. భక్తులు అమ్మవారికి కొబ్బరి కాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే స్థానిక తూర్పు చెరువు కట్ట వెలసిన చౌడమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకుండలిని సిద్ధమహాయోగిని రమ్యాదేవి ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో భూమిరెడ్డి గోవర్ధనరెడ్డి, సర్పంచ్ బండారు బాలమ్మ, నాయకుడు బండారు పెద్ద ఓబులేసు పాల్గొన్నారు.



తాడిమర్రి: అలంకరణలో షిర్డీ సాయిబాబా విగ్రహం



కదిరి: షిర్డీ సాయిబాబాను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి దంపతులు



పుట్టపర్తి టౌన్: తలమర్లలో ఎడ్లబండిలో సాయి చిత్రపటం ఊరేగింపు



ధర్మవరం అర్బన్: బాబా పాదదర్శనం కోసం క్యూలో నిలబడిన భక్తులు

మార్మోగిన సాయి నామస్మరణ

కదిరి, పుట్టపర్తి, ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల్లోని షిర్డీ సాయిబాబా మందిరాల్లో సోమవారం గురుపౌర్ణమి సందడి నెలకొంది. ఆలయాల్లో సాయిబాబా విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు చేశారు. కదిరి పట్టణంలోని వాణివీధిలో ఉన్న సాయిబాబా ఆలయాన్ని ఉదయాన్నే స్థానిక ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి దంపతులు దర్శించుకున్నారు. అలాగే తనకల్లు, నల్లచెరువు సాయిబాబా ఆలయాల్లో పూజలు చేయించారు. కోనేరు సమీపంలో ఉన్న మరో షిర్డీ సాయిబాబా ఆలయంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డా.బత్తల హరిప్రసాద్ మహిళా భక్తులకు చీరలు పంపిణీ చేశారు. ధర్మవరంలో అన్నదానం కోసం సత్యసాయి జిల్లా హాకీ అసోసియేషన్ సభ్యులు రూ.50 వేలు అందజేశారు. బత్తలపల్లిలో జెడ్పీటీసీ కోటి సుధ, మాజీ ఎంపీపీ సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ జయరామిరెడ్డి పూజలు చేయించారు. – సాక్షి నెట్‌వర్క్:



తనకల్లు: భక్తులకు దర్శనమిచ్చిన సాయినాథుడు



ఓడీ చెరువు: గాజుకుంటపల్లిలో భక్తిగీతాలాపన



బత్తలపల్లి: విగ్రహ ఊరేగింపులో పాల్గొన్న మహిళలు





పుట్టపర్తి అర్బన్: మామిళ్లకుంట క్రాస్, ఎనీపీకుంటలో పూజలు



కనగానపల్లి: బాలేపాళ్యంలో భక్తిగీతాలను ఆలపిస్తున్న దృశ్యం

అర్హుల ఇంటి వద్దకే ధ్రువీకరణ పత్రాలు

- జగనన్న సురక్షలో ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి



కొక్కంటిలో ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

తనకల్లు: అర్హుల ఇంటి వద్దకే అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొక్కంటి సచివాలయంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ధ్యేయమన్నారు. ప్రజలకు అవసరమైన 11 రకాల ధ్రువీకరణ పత్రాలు, సేవలు అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఎవరి సిఫారసు లేకుండా ఉచితంగా సర్టిఫికెట్లను అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం 549 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, స్పెషలాఫీసర్ సూర్యనారాయణ, తహసీల్దార్ శోభ సువర్ణమ్మ, ఎంపీడీఓ పూల నరసింహులు, డీటీ మధునాయక్, సర్పంచులు నాగరాజు, రెడ్డెప్ప నాయుడు, నాయకులు శ్రీనివాసుల నాయుడు, గణేష్ రెడ్డి, కొండా మల్లికార్జున, హేమంత్‌నాయుడు, పూల శీన, బాల్ రెడ్డి, గంగప్పనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్: పట్టణంలోని ఎన్‌జీఓ కాలనీ, సైదాపురం, రెవెన్యూ కాలనీ సచివాలయాల్లో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 99 ధ్రువీకరణ పత్రాలను మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబుతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రంగారెడ్డి, మున్సిపల్ మేనేజర్ మనోహర్, సీనియర్ అసిస్టెంట్ సాంబశివ, వెల్ఫేర్ సెక్రటరీ హిమగిరి, అడ్మిన్లు అశలత, ప్రవల్లిక, పూజిత పాల్గొన్నారు.

కదిరి అర్బన్: వందశాతం సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలన్నదే జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్దేశమని ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కాళసముద్రం సచివాలయంలో ఎంపీడీఓ అంజనప్ప ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ తిరిగి సర్వే చేస్తారన్నారు. అనంతరం 270 ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, తహసీల్దార్ నటరాజ్, సర్పంచ్ లక్ష్మీదేవి, మాజీ సర్పంచ్ ఇంద్రప్రసాద్‌రెడ్డి, ఏఓ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ ప్రకాష్, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, బాబ్జాన్ పాల్గొన్నారు.

తలుపుల: తలుపుల సచివాలయం–2లో సోమవారం సర్పంచ్ శ్రీలత, ఎంపీపీ రఫీనాయక్, ఎంపీడీఓ కిరణ్ మోహన్ రావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి.. సుమారు 154 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఫయాజ్ అహమ్మద్, జేసీఎస్ కన్వీనర్ టోపీ రమణ, దివాన్‌వలి, రాజగోపాల్ రెడ్డి, దేవేంద్ర నాయక్ పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో అందరికీ లబ్ధి

ఓడీ చెరువు: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరనుందని మండల ప్రత్యేకాధికారి రమేష్ అన్నారు. సోమవారం సున్నంపల్లి సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. ఇంకా అర్హత ఉండి.. పథకాలు అందని వారికి లబ్ధి చేకూర్చేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామనాథరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ గంగులప్ప, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మలక అశ్వర్థరెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు శివారెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రెడ్డెప్ప, ఈఓఆర్డీ రాజశేఖర్, నాయకులు శ్రీకుర్తి భాస్కర్‌రెడ్డి, మునెప్ప తదితరులు పాల్గొన్నారు.

నేడు 'జగనన్న సురక్ష'

నల్లచెరువు: ఎం అగ్రహారంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ రమణారెడ్డి సోమవారం తెలిపారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సిద్దారెడ్డి హాజరవుతారన్నారు.

కనగానపల్లి: తగరకుంటలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎంపీడీఓ అలివేలమ్మ తెలిపారు.

ధర్మవరం రూరల్: పట్టణంలోని తిక్కస్వామి నగర్ శివాలయం వద్ద మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి హాజరవుతారన్నారు.

గాండ్లపెంట: కటారుపల్లి సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని పార్టీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

ఓడీ చెరువు: మండలంలోని భోగానిపల్లిలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మహిళలు నిరసన తెలియచేశారు. సర్పంచ్ శివశంకర్‌రెడ్డి అక్కడికి చేరుకుని, బోరుకు మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. ట్యాంకర్‌తో నీటి సరఫరా చేస్తామని చెప్పడంతో మహిళలు శాంతించారు.

ఆర్డీటీ సేవలను వినియోగించుకోండి



మాట్లాడుతున్న స్పెయిన్ దేశస్తులు

బత్తలపల్లి: వెనుకబడిన ప్రాంతాల్లో ఆర్డీటీ అందిస్తున్న తోడ్పాటును పేద కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని రీజినల్ డైరెక్టర్ ప్రమీల కుమారి అన్నారు. సోమవారం మండలంలోని కోడేకండ్ల గ్రామంలో లబ్ధిదారుల భాగస్వామ్యంతో ఆర్డీటీ నిర్మించిన 20 గృహాలను స్పెయిన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేద ప్రజల ఆర్థిక స్థోమతను మెరుగుపర్చేందుకు సంస్థ కృషి చేస్తోందన్నారు. పిల్లల విద్యకు కోట్లాది రూపాయలను ఆర్డీటీ వ్యవస్థాపకులు ఖర్చు చేస్తున్నారన్నారు. పిల్లలను చదివించుకోవాలన్నారు. బాల్య వివాహాలు జరగకుండా నిరోధించాలన్నారు. ప్లాస్టిక్ రహితగా గ్రామాలు, పట్టణాలుగా తీర్చిదిద్దుకోవాలన్నారు. కోడేకండ్ల గ్రామంలో గతంలో పూర్తి చేసిన 18 గృహాలతో కలిపి మొత్తం 38 గృహాలు నిర్మించామన్నారు. లబ్ధిదారుల భాగస్వామ్యంతో ఒక్కో ఇంటికి రూ.2.30 లక్షలు వెచ్చించి 20 గృహాలు నిర్మించామన్నారు. ఒక హాలు, బెడ్‌రూం, వంటగది, వరండాలో టాయిలెట్స్ నిర్మించుకున్నారన్నారు. ఆర్డీటీ పని చేస్తున్న ప్రదేశాల్లో ఇప్పటి వరకూ 84,791 గృహాలు నిర్మించడం జరిగిందన్నారు. స్పెయిన్ సభ్యులు మాట్లాడుతూ.. ఆర్డీటీ పేదల కోసం మంచి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బండి వీరనారప్ప, సీఓలు నాగరాజు, తిమ్మరాజు, ఆర్ఈ మధుసూదన్, ఈశ్వరయ్య, ఇంజనీర్ ఖాసీం, అంజలి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

వేళ్లమద్దిలో తీరిన తాగునీటి సమస్య



తాగునీటి సరఫరాను ప్రారంభిస్తున్న సర్పంచ్ బొజ్జేనాయక్

నల్లమాడ: మండలంలోని వేళ్లమద్ది పంచాయతీ కేంద్రంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి చొరవతో తాగునీటి సమస్య తీరింది. వేళ్లమద్ది, ఎస్సీ కాలనీలో 250కి పైగా కుటుంబాలు ఉన్నాయి. ఒకే తాగునీటి పథకం ఉండటంతో తాగునీరు సక్రమంగా అందక గ్రామస్తులు అవస్థలు పడేవారు. ఈ సమస్యను స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించి ఎమ్మెల్యే బోరు మంజూరు చేశారు. వారం రోజుల క్రితం 500 అడుగుల లోతు వరకూ బోరు తవ్వించగా నీరు పుష్కలంగా పడ్డాయి.బోరు బావికి నూతన విద్యుత్ మోటారు, స్టార్టర్ అమర్చడంతో పాటు ఎమ్మెల్యే ఆదేశాలతో జల జీవన్ మిషన్ కింద పైప్‌లైన్ ఏర్పాటు చేసి ఇంటింటికీ కుళాయిలు అమర్చారు. సోమవారం సర్పంచ్ బొజ్జేనాయక్, పంచాయతీ కార్యదర్శి త్రివేణి పూజలు చేసి, నీటి సరఫరాను ప్రారంభించారు. తాగునీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి గ్రామ ప్రజలు, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

‘స్పందన’ అర్జీలకు పరిష్కారం చూపండి

బత్తలపల్లి: ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే స్పందనలో ప్రజల నుంచి అందే అర్జీలకు పరిష్కారం చూపాలని తహసీల్దార్ యుగేశ్వరి దేవి పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంతో పాటు అన్ని గ్రామ సచివాలయాల్లో స్పందన నిర్వహించారు. భూ సమస్యలపై రెండు, రస్తా సమస్యలపై రెండు, పొజిషన్ సర్టిఫికెట్ల కోసం రెండు, ఇంటి స్థలాలకు రెండు అర్జీలు అందాయి. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ.. స్పందన కార్యక్రమానికి ప్రతి అధికారి తప్పక హాజరు కావాలన్నారు. అదే విధంగా గ్రామస్థాయిలో సచివాలయ ఉద్యోగులు హాజరు కావాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ సౌజన్యకుమారి, ఏపీఎం సుదర్శన్‌రాజు, ఏపీఓ ఆదెప్ప, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరలక్ష్మి, పశువైద్యాధికారి గుర్నాథరెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ శివయ్య, ఏఓ ఓబిరెడ్డి పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంఈఓలు



ముదిగుబ్బ: ఎంఈఓ కిరణ్మయికి స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు



ఓడీచెరువు: ఎంఈఓ–1 సురేష్‌ను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

ముదిగుబ్బ: ముదిగుబ్బ ఎంఈఓ1గా కిరణ్మయి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇది వరకూ కేఎస్ఆర్ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న ఈమె పదోన్నతిపై ఎంఈఓగా వచ్చారు. బాధ్యతలు చేపట్టిన ఎంఈఓకు ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంఈఓ–2 రమణప్ప, ఉపాధ్యాయులు ఫక్రుద్దీన్, ఈశ్వరయ్య, అనుపమ, శోభ, అరుణ, శ్రీలక్ష్మి, రాజేశ్వరి, అనురాధ, లక్ష్మిబాయి, భారతి, అనిత, నాగలక్ష్మి, రామకృష్ణారెడ్డి, శంకర్, షమ్మీ, రఫీ, గౌస్ కుమార్, నరసింహులు, షబ్బీర్, నాగేంద్ర, కుల్లాయప్ప, నాగరాజు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓకు సన్మానం

ఓడీ చెరువు: ఓడీ చెరువు ఎంఈఓ–1గా సురేష్ బాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న ఎంఈఓ ఖాదర్‌వలి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సురేష్‌బాబును పూలమాలలతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు అందరి సహకారం తీసుకుంటానని పేర్కొన్నారు.

చెన్నేకొత్తపల్లి ఎంఈఓ–1గా మున్వర్ బాషా



చెన్నేకొత్తపల్లి: మండల విద్యాశాఖ అధికారి–1గా మున్వర్ బాషా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎంఈఓగా పనిచేస్తున్న మల్లికార్జున రాప్తాడుకు బదిలీపై వెళ్లడంతో తాడిమర్రి ఎంఈఓ కృష్ణా మోహన్ ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన పదోన్నతులలో భాగంగా పామిడి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న మున్వర్ బాషాను ఇక్కడికి నియమించారు. ఎంఆర్సీ సిబ్బంది రామసుబ్బారెడ్డి, శివారెడ్డి, వెంకటేష్, శివయ్య నరసింహులు పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల కమిటీల ఏర్పాటు

పుట్టపర్తి అర్బన్: వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు సముచిత న్యాయం చేయాలనే సంకల్పంతో అమడగూరు మండలంలోని కార్యకర్తలకు పార్టీ అనుబంధ విభాగ కమిటీలో చోటు కల్పించినట్లు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అమడగూరు మండల పంచాయతీ రాజ్ విభాగ కమిటీ, గ్రీవెన్స్ విభాగ కమిటీ, ట్రేడ్ యూనియన్ విభాగ కమిటీ, సేవాదల్ విభాగ కమిటీ, పబ్లిసిటీ విభాగ కమిటీలకు కార్యవర్గాన్ని నియమించారు. ఇందులో అధ్యక్షుడు, ఇద్దరు ఉపాధ్యక్షులు, నలుగురు ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శులు తదితర 23 మందిని నియమించినట్లు పేర్కొన్నారు. పంచాయతీ విభాగ కమిటీ అధ్యక్షుడిగా యరగుండువారిపల్లి రవీంద్రరెడ్డి, ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్ నాయుడు, శంకర్, గ్రీవెన్స్ కమిటీ అధ్యక్షుడిగా జేకేపల్లి చిన్నప్ప, ఉపాధ్యక్షులుగా గంగులప్పనాయుడు, ప్రభాకర్ రాజును నియమించారు. ట్రేడ్ యూనియన్ విభాగానికి అధ్యక్షుడిగా గుండువారిపల్లి గోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఈశ్వరప్ప, పొగాకు బాషాను నియమించారు. సేవాదల్ విభాగానికి అధ్యక్షుడిగా తుమ్మల లక్ష్మీపతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా నరసింహులు, బాబా ఫక్రుద్దీన్‌ను నియమించారు. పబ్లిసిటీ విభాగానికి అధ్యక్షుడిగా కస్సముద్రం మంజునాథరెడ్డి, ఉపాధ్యక్షులుగా నాగరాజు, శంకరను నియమించారు.

నేడు గ్రామసభ

నల్లచెరువు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 2022–23 సంవత్సరానికి సంబంధించి 17వ విడత ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీపై గ్రామసభ జరగనుంది. ఉదయం 10 గంటలకు గ్రామసభ నిర్వహిస్తున్నట్లు ఏపీఓ మంజుల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



గరుడ వాహనంపై ఊరేగిన లక్ష్మీచెన్నకేశవుడు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో సోమవారం సాయంత్రం గురుపౌర్ణమి సందర్భంగా గరుడోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు దాశెట్టి సుబ్రహ్మణ్యం, సభ్యులు సమక్షంలో గరుడ వాహనంపై లక్ష్మీచెన్నకేశవస్వామి కొలువుదీరారు. పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం గోదా రంగనాథ మహిళా సంఘం సభ్యులు కోలాటం ఆడుతూ అందరినీ ఆకట్టుకున్నారు.